# స్వదేశీ తొలి మానవరహిత బాంబర్ విమానం -FWD200B

## గ్రామోద్యోగ్ వికాస్ యోజన




- గ్రామీణ హస్తకళాకారులకు సాధికారత కల్పించేందుకు,'ఆత్మనిర్భర్ భారత్' చొరవను మరింత ముందుకు తీసుకువెళ్లే దిశగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఖాదీ, గ్రామ పరిశ్రమల కమిషన్ ఆధ్వర్యంలో 300 మంది కుమ్మరులకు ఎలక్ట్రిక్ పాటర్ వీల్స్ (potter wheels), ట్రైనింగ్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

**పెరిగిన ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల అమ్మకాలు:**

- 2013–14 ఆర్థిక సంవత్సరంలో ₹31,154.20 కోట్లుగా ఉన్న ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల అమ్మకాలు 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఐదు రెట్లు పెరిగి ₹1,55,673.12 కోట్లకు చేరుకున్నాయి. ఖాదీ, గ్రామ పరిశ్రమల టర్నోవర్ ₹1.55 లక్షల కోట్ల మార్కును అధిగమించి, 10.17 లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించింది.

**గ్రామోద్యోగ్ వికాస్ యోజన**

- ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ దేశవ్యాప్తంగా ఉమ్మడి సౌకర్యాలు, సాంకేతిక ఆధునికీకరణ, శిక్షణ మొదలైన వాటిని అందించడం ద్వారా గ్రామ పరిశ్రమల ప్రోత్సాహం ,అలాగే అభివృద్ధి కోసం గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకాన్ని అమలు చేస్తుంది.
- మార్చి 2020లో ప్రారంభించబడింది.
- ఇది కేంద్ర రంగ పథకం అయిన ఖాదీ గ్రామోద్యోగ్ వికాస్ యోజన రెండు భాగాలలో ఒకటి. ఇంకో భాగం ఖాదీ వికాస్ యోజన , ఇందులో రోజ్‌గార్ యుక్త్ గావ్, డిజైన్ హౌస్ అనే మరో రెండు కొత్త భాగాల్లో ఉన్నాయి.

**చేర్చిన కార్యకలాపాలు**

- వ్యవసాయ–ఆధారిత ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు
- ఖనిజ ఆధారిత పరిశ్రమలు
- వెల్నెస్ సౌందర్య సాధనాల పరిశ్రమలు
- చేతితో తయారు చేసిన కాగితం, తోలు ప్లాస్టిక్ పరిశ్రమలు
- రూరల్ ఇంజనీరింగ్ న్యూ టెక్నాలజీ ఇండస్ట్రీలు
- సేవా పరిశ్రమలు

**ఖాదీ, గ్రామ పరిశ్రమల కమిషన్**

- ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చట్టం: 1956 ప్రకారం స్థాపించబడిన చట్టబద్ధమైన సంస్థ.
- అవసరమైన చోట గ్రామీణాభివృద్ధిలో నిమగ్నమైన ఇతర ఏజెన్సీలతో సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లోని ఖాదీ మరియు ఇతర గ్రామ పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాల ప్రణాళిక, ప్రచారం, సంస్థ, అమలుకు వోఐఈ బాధ్యత వహిస్తుంది.
- ఇది మంత్రిత్వ శాఖ కింద పనిచేస్తుంది.

## 'అపరాజిత' బిల్లుకు ఆమోదం




- పశ్చిమబెంగాల్‌లో ట్రైనీ వైద్యురాలి అత్యాచార ఘటన నేపథ్యంలో అత్యాచారం, హత్య కేసుల్లో దోషులకు మరణదండన విధించేందుకు ఉద్దేశించిన అపరాజిత ఉమెన్ అండ్ చైల్డ్ బిల్లు (వెస్ట్ బెంగాల్ క్రిమినల్ లాస్ అండ్ అమెండమెంట్)–2024ను బెంగాల్ ప్రభుత్వం అసెంబ్లీలో మంగళవారం (03.09.2024) ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.
- ప్రస్తుతం ఉన్న చట్టాలను సవరించి అత్యాచారం, లైంగిక నేరాలకు సంబంధించి కొత్త నిబంధనలను ప్రవేశపెట్టి మహిళలు, పిల్లలకు రక్షణను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ బిల్లు తీసుకొచ్చింది.

**ముఖ్యాంశాలు**

- అత్యాచారం చేసినా, హత్యకు పాల్పడినా 10 రోజుల్లో మరణశిక్ష విధించేలా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ బిల్లును రూపొందించింది. ఈ బిల్లు ప్రకారం, పెరోల్ లభించే వీలు ఉండదు. జీవిత ఖైదును విధించవచ్చు.
- ఈ బిల్లు ప్రకారం ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన 36 రోజుల్లోగా మరణశిక్ష విధించే నిబంధన ఉంటుంది.
- ప్రతి జిల్లాలో స్పెషల్ ఫోర్స్–అపరాజిత టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు. ఈ అపరాజిత టాస్క్‌ఫోర్స్ అత్యాచారం, యాసిడ్ దాడి లేదా వేధింపుల కేసుల్లో చర్య తీసుకుంటుంది.
- భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, పిల్లలపై లైంగిక నేరాల నిరోధక చట్టం 2012లోని సెక్షన్లలో కూడా కొన్ని మార్పులను సూచించింది. ఈ బిల్లు ద్వారా త్వరితగతిన శిక్ష పడటానికి అవసరమైన ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని ప్రతిపాదించింది.
- భారతీయ న్యాయ సంహిత 2023లోని 64, 66, 70 (1), 71, 72 (1), 73, 124 (1), 124 (2) సెక్షన్లను సవరించడానికి ఈ బిల్లు వెసులుబాటు కల్పిస్తుంది.
- అత్యాచారం, అత్యాచారం–హత్యల్లో నిందితుడికి మరింత కఠిన శిక్ష పడేలా చేయాలని ప్రతిపాదించింది.
- సామూహిక అత్యాచారం, యాసిడ్ దాడులు చేసినా గరిష్ఠ శిక్ష పడుతుంది.
- అత్యాచారానికి పాల్పడిన నిందితులు మైనర్లయితే(18 ఏళ్ల లోపు వయస్సు ఉన్నప్పటికీ) గరిష్ఠ శిక్ష పడాల్సిందేనని, రేప్ చేసిన బాల నేరస్తులకు శిక్ష తగ్గించేలా ఆయా చట్టాల్లో గల సెక్షన్లు 65 (1), 65 (2), 70 (2)లను తొలగించాలని కూడా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రతిపాదించింది.
- బలాత్కార కేసుల పరిశోధన, న్యాయ విచారణ అంశాలు కోర్టు అనుమతి తీసుకోకుండా ప్రచురించడాన్ని కూడా ఈ బిల్లు శిక్షార్హం చేస్తుంది.

## అగ్రిష్యూర్ నిధి

- వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రూ.750 కోట్ల ఫండ్ అగ్రిష్యూర్ పథకాన్ని ప్రారంభించారు.
- ఈ పథకం దేశ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తేవాలన్న లక్ష్యంతో అంకుర సంస్థలు (అగ్రిటెక్ స్టార్టప్‌లు), గ్రామీణ స్థాయి సంస్థలకు ఆర్థిక సహాయం అందించడానికి ఏర్పాటు చేయబడింది.
- టెక్నాలజీపై ఎక్కువగా ఆధారపడి, మరోవైపు నష్టభయం ఉన్నప్పటికీ, ప్రయోజనం ఎక్కువ ఉంటుందనుకున్న సంస్థలకు ఆర్థిక దన్నును అందించాలన్నది ఈ పథక లక్ష్యం.
- వ్యవసాయ రంగంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న అగ్రిటెక్ స్టార్టప్‌లకు ఎటువంటి నిధుల కొరతనూ ఎదుర్కోకుండా తగిన చర్యలు తీసుకుంటారు.
- గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యకలాపాలను, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఈ కొత్త పథకాన్ని తీసుకొచ్చారు.




## స్వదేశీ తొలి మానవరహిత బాంబర్ విమానం



- స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన మానవరహిత బాంబర్ విమానం (India`s first unnamed bomber aircraft) 'ఎఫ్ డబ్ల్యూడీ 200,(FWD200B)' తొలిసారి విజయవంతంగా గగన విహారం చేసింది.
- బెంగళూరుకు చెందిన ఫ్లయింగ్ వెడ్జ్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ (ఎఫ్ డబ్ల్యూడీఏ) సంస్థ దీన్ని రూపొందించింది. ఇది సుమారు 15వేల అడుగుల ఎత్తులో, ఏడు గంటల పాటు నింగిలోనే ఉండగలదు. ఈ విమానం నిఘా కోసం ఆప్టికల్ పరికరాలు, గగనతల దాడులు, బాంబింగ్ కోసం క్షిపణి తరహా ఆయుధాలను మోసుకెళుతుంది. దీని ఏరోడైనమిక్స్ డిజైన్, ఎయిర్ ఫ్రేమ్, ప్రొపల్షన్, నియంత్రణ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్స్‌ను FWDA కర్మాగారంలోనే రూపొందించింది. ఈ విమానం బరువు 102 కిలోలు, గరిష్ఠంగా 250 కిలోమీ టర్ల వేగంతో ప్రయాణిస్తుంది.

## సెప్టెంబర్ విషవత్తు

- భూమధ్య రేఖకు ఎదురుగా ఉంటూ దక్షిణార్ధ గోళం నుంచి ఉత్తరార్ధ గోళానికి సూర్యుడు వెళ్లడాన్ని వసంత విషవత్తు అంటారు. ఇలా రెండు విషవత్తులు ఉంటాయి.
- మార్చి నెలలో వచ్చే విషవత్తును వసంత విషవత్తు లేదా మార్చి విషవత్తు అని అంటారు.
- అలాగే, సెప్టెంబర్ నెలలో వచ్చే దాన్ని సెప్టెంబర్ విషవత్తు లేదా శరదృతు విషవత్తు అంటారు.
- ఈ సంవత్సరం సెప్టెంబర్ విషవత్తు సెప్టెంబర్ 22న వచ్చింది. ఈక్వినాక్స్ అనేది లాటిన్ పదం నుంచి వచ్చింది.
- ఈక్వి అంటే సమానం, నాక్స్ అంటే రాత్రి అని అర్థం.
- విషవత్తు సమయంలో ఒకరోజు మొత్తంలో 12 గంటలు పగలు, 12 గంటలు రాత్రి సమంగా ఉంటాయి.





**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్




### విద్య, ఉద్యోగ సమాచారం

**ఐవోసీఎల్‌లో...**

భారత ప్రభుత్వ సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐవోసీఎల్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 12
- పోస్టులు: లా ఆఫీసర్స్
- అర్హతలు: పోస్టును బట్టి సంబంధిత విభాగంలో కనీసం 60 శాతం మార్కులతో ఎల్ఎల్‌బీ, పీజీ ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి. పీజీ క్లాట్–2024 స్కోర్ తప్పనిసరి.
- వయస్సు: 30 ఏండ్లు మించరాదు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 8
- వెబ్‌సైట్: https://iocl.com

**ఉస్మానియాలో...**

హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 20
- పోస్టులు: సివిల్ అసిస్టెంట్ సర్జన్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 30
- వెబ్‌సైట్: https://www.cuj.ac.in/

**సెంట్రల్ యూనివర్సిటీలో...**

సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ జార్ఖండ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 33
- పోస్టులు: సెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్, జేఈ, టెక్నికల్ అసిస్టెంట్, యూడీసీ, ఎల్‌డీసీ, డ్రైవర్, లైబ్రరీ అటెండెంట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 8
- వెబ్‌సైట్: https://www.cuj.ac.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- పోటీపరీక్షల ప్రత్యేకం : సైన్స్ అండ్ టెక్నాలజీ, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# హైకోర్టు అదనపు న్యాయమూర్తులను నియమించేవారు?

**గ్రూప్స్ ప్రత్యేకం**
**పాలిటీ బిట్స్**



**600. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను తొలగించే తీర్మానంపై ఎంత మంది మద్దతు ఉండాలి?**
1. లోక్‌సభలో–100 మంది
2. రాజ్యసభలో–50 మంది
3. 1, 2 4. 1, 2

**601. సుప్రీంకోర్టు న్యాయమూర్తులను తొలగించే తీర్మానాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన తరువాత అభియోగాలను విచారించడానికి స్పీకర్/చైర్మన్ ఏర్పాటు చేసే త్రిసభ్య కమిటీలో అంతర్భాగం కానిది ఎవరు?**
1. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (లేదా) సాధారణ న్యాయమూర్తి
2. ఏదైనా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
3. ప్రముఖ న్యాయవేత్త
4. ఏదైనా హైకోర్టు సాధారణ న్యాయమూర్తి

**602. ఏ న్యాయమూర్తిపై తొలగింపు తీర్మానం ప్రవేశపెట్టిన విరమించారు?**
1. ఎస్. రామస్వామి
2. ఎం. రామస్వామి
3. ఎ.వి.బేగ్ 4. ఎ.ఎన్.రే

**603. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిని ఎవరు నియమిస్తారు?**
1. రాష్ట్రపతి
2. ప్రధాన న్యాయమూర్తి
3. ఉప రాష్ట్రపతి 4. అటార్నీ జనరల్

**604. సుప్రీంకోర్టులో తగినంత మంది న్యాయమూర్తులు లేనప్పుడు తాత్కాలిక న్యాయమూర్తిని ఎవరు నియమిస్తారు?**
1. ప్రధాన న్యాయమూర్తి
2. రాష్ట్రపతి
3. అటార్నీ జనరల్
4. ఎవరు కాదు

**605. నిబంధన 143 ప్రకారం సుప్రీంకోర్టు రాష్ట్రపతి సలహా కోరినప్పుడు ఎంత మంది న్యాయమూర్తిలతో కూడిన ధర్మాసనం సలహా ఇస్తుంది?**
1. ముగ్గురు 2. నలుగురు
3. ఐదుగురు 4. ఆరుగురు

**606. ప్రారంభ అధికార పరిధిలో అంతర్భాగంగా తొలి కేసు సుప్రీంకోర్టు ముందుకు ఎప్పుడు వచ్చింది?**
1. 1951 2. 1955
3. 1961 4. 1965

**607. సుప్రీంకోర్టు స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడే పద్ధతి ఏది?**
1. నియామక విధానం, పదవీకాల భద్రత
2. పదవీ విరమణానంతర ప్రాక్టీస్‌పై పరిమితులు
3. కార్యనిర్వాహక శాఖ నుంచి వేరు చేయడం
4. పైవన్నీ

**608. సుప్రీంకోర్టులో సివిల్ కేసు నమోదు చేయాలంటే ఆస్తి విలువ కనీసం రూ.20 వేలు ఉండాలనే నిబంధన 1972లో ఏ సవరణ ద్వారా తొలగించబడింది?**
1. 30 2. 32
3. 34 4. 35

**609. 1971 కోర్టు ధిక్కారం చట్ట ప్రకారం విధించే శిక్ష?**
1. ఆరు నెలల జైలు, 2 వేల జరిమానా
2. 3 నెలల జైలు, వెయ్యి రూపాయల జరిమానా
3. ఒక సంవత్సరం జైలు, 2 వేలు జరిమానా
4. ఒక సంవత్సరం జైలు, వెయ్యి జరిమానా

**610. ఢిల్లీ హైకోర్టు ఎప్పుడు ఏర్పాటైంది?**
1. 1961 2. 1965
3. 1966 4. 1968

**611. హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను నిర్ధారించేది?**
1. గవర్నర్ 2. రాష్ట్రపతి
3. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
4. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**612. హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62కు 1963లో ఏ సవరణ ద్వారా పెంచారు?**
1. 12 2. 14
3. 15 4. 16

**613. అడ్వకేట్‌గా ఎంత కాలం పనిచేసిన తర్వాత కోర్టు న్యాయమూర్తిగా నియమించవచ్చు?**
1. 5 సంవత్సరాలు
2. 7 సంవత్సరాలు
3. 10 సంవత్సరాలు
4. 12 సంవత్సరాలు

**614. జిల్లా కోర్టు న్యాయమూర్తులు కాకుండా ఇతర ఉద్యోగులను గవర్నర్ ఎవరిని సంప్రదించి నియమిస్తారు?**
1. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
2. పబ్లిక్ సర్వీస్ కమిషన్
3. 1, 2 4. ఎవరిని సంప్రదించే అవసరం లేదు

**615. జిల్లా కోర్టు జడ్జి కంటే తక్కువ స్థాయి ఉద్యోగుల పోస్టింగ్ పదోన్నతులు, సెలవులు ఎవరు నియంత్రిస్తారు?**
1. గవర్నర్ 2. జిల్లా జడ్జి
3. కలెక్టర్
4. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**616. వివిధ హైకోర్టులు (సెక్షన్–ఎ) వాటిని ఏర్పాటు చేసిన సంవత్సరాలను (సెక్షన్–బి) జతపరచండి?**

| సెక్షన్–ఎ | సెక్షన్–బి | |
|---|---|---|
| ఎ. అలహాబాద్ | 1. 1866 | 1. ఎ–1, బి–2, సి–3, డి–4 |
| బి. ముంబయి | 2. 1862, సెప్టెంబర్ | 2. ఎ–2, బి–3, సి–4, డి–1 |
| సి. కోల్‌కతా | 3. 1862, ఆగస్టు | 3. ఎ–3, బి–4, సి–1, డి–2 |
| డి. మద్రాస్ | 4. 1862, జూన్ | 4. ఎ–4, బి–1, సి–2, డి–3 |

**617. దేశంలో అతి పెద్ద హైకోర్టు?**
1. ఆంధ్రప్రదేశ్ 2. బొంబయి
3. గువహటి 4. పైవన్నీ

**618. కింది వాటిలో ఏ హైకోర్టుకు ప్రాంతీయ బెంచ్‌లున్నాయి?**
1. అలహాబాద్, బొంబయి
2. కోల్‌కతా, గువహటి
3. మధ్యప్రదేశ్, రాజస్థాన్
4. పైవన్నీ

**619. దేశంలో ఎన్ని హైకోర్టులున్నాయి?**
1. 28 2. 31
3. 21 4. 18

**620. లక్షద్వీప్ ఏ హైకోర్టు పరిధిలో ఉంది?**
1. బొంబయి 2. కర్ణాటక
3. కేరళ 4 తమిళనాడు

**621. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిచే పదవీ ప్రమాణం చేయించేవారు?**
1. గవర్నర్ 2. రాష్ట్రపతి
3. పదవీ విరమణ చేయబోయే న్యాయమూర్తి
4. పైవారిలో ఎవరైనా

**622. హైకోర్టు అదనపు న్యాయమూర్తులను నియమించేవారు?**
1. రాష్ట్రపతి 2. గవర్నర్
3. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
4. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**623. పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగంలోని పదకొండవ షెడ్యూలులోని అంశాలపై కార్యక్రమాలు చేపట్టే అధికారం ఉంది. కింది వాటిలో ఒకటి దానిలో భాగం కాదు?**
1. చిన్న నీటిపారుదల, నీటి వనరులపై అజమాయిషీ, వాటర్ షెడ్ అభివృద్ధి
2. సంప్రదాయేతర ఇంధన వనరులు
3. అగ్నిమాపక సేవలు
4. టెక్నికల్ ట్రైనింగ్, వొకేషనల్ విద్య

**624. మున్సిపాలిటీ భౌగోళిక ప్రాంతాన్ని నోటిఫై చేసే అధికారం ఎవరికి ఉంది?**
1. ముఖ్యమంత్రి 2. గవర్నర్
3. పట్టణాభివృద్ధి శాఖ మంత్రి
4. ఎన్నికల కమిషన్

**625. మున్సిపాలిటీలకు రాజ్యాంగంలోని 12వ షెడ్యూల్‌లోని అంశాలపై కార్యక్రమాలు చేపట్టే అధికారం ఉంది. కింది వాటిలో దానిలో ఒకటి భాగం కాదు?**
1. భూ వినియోగ నియంత్రణ, భవనాల నిర్మాణం
2. గృహ, పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు నీటి సరఫరా
3. తపాల, టెలిగ్రాఫులు, టెలిఫోన్‌లు, వైర్లెస్, బ్రాడ్‌కాస్టింగ్ తదితర కమ్యూనికేషన్ సాధనాలు
4. ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళికలు

**626. 73వ రాజ్యాంగ సవరణకు సంబంధించని అంశం?**
1. స్థానిక సంస్థలతో షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రిజర్వేషన్లు కల్పించడం
2. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం
3. ఐదు సంవత్సరాలకు ఒకసారి తప్పని సరిగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం
4. వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడం

**627. పంచాయతీరాజ్ సంస్థల్లో షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రిజర్వేషన్ కల్పించే ప్రకరణ?**
1. 243 బి 2. 243 సి
3. 243 డి 4. 243 ఇ

**628. రాజ్యాంగ సవరణ 73 & 74 చట్టం కింద రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించేది?**
1. పంచాయతీరాజ్ వ్యవస్థ
2. రాష్ట్ర శాసన మండలి
3. సహకార సంఘాలు
4. పంచాయతీరాజ్ & మున్సిపల్ వ్యవస్థ

**629. రాజకీయ మార్గంలో మహిళా సాధికారతకు తీసుకున్న ముఖ్యమైన యత్నం?**
1. జాతీయ మహిళా కమిషన్‌ను ఏర్పాటు చేయడం
2. స్వయం సహాయక గ్రూపులను ఏర్పాటు చేయడం
3. మహిళలకు రిజర్వేషన్ బిల్లులు పెట్టడం
4. స్థానిక సంస్థల్లో కొన్ని సీట్లను రిజర్వ్ చేయడం

**630. స్థానిక స్వపరిపాలనా సంస్థలకు, వాటికి సంబంధించి 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాలు అన్వయించబడని రాష్ట్రాలు?**
1. గోవా, జమ్మూకశ్మీర్, పాండిచ్చేరి
2. ఢిల్లీ, గోవా, మిజోరం, మేఘాలయ
3. మేఘాలయ, ఢిల్లీ, నాగాలాండ్
4. సిక్కిం, అస్సాం, మిజోరం

**631. పంచాయతీరాజ్ వ్యవస్థల ప్రాతిపదికగా ప్రణాళికా వికేంద్రీకరణను సిఫారసు చేసినది?**
1. బల్వంతరాయ్ మెహతా కమిటీ
2. మహలనోబిస్ కమిటీ
3. అశోక్ మెహతా కమిటీ
4. గాడ్గిల్ కమిటీ

**632. ప్రస్తుతమున్న పంచాయతీరాజ్ వ్యవస్థకు మూలం?**
1. అశోక్ మెహతా కమిటీ
2. బల్వంతరాయ్ మెహతా కమిటీ
3. వసంతరావ్ నాయక్ కమిటీ
4. రాజమన్నార్ కమిటీ

**633. దేశంలో నగర స్థానిక సంస్థలకు సంబంధించి రాజ్యాంగ సవరణ?**
1. 64వ సవరణ 2. 72వ సవరణ
3. 73వ సవరణ 4. 74వ సవరణ

**634. పంచాయతీరాజ్ దేనికి సంబంధించినది?**
1. గ్రామం, బ్లాక్, జిల్లా
2. గ్రామం, రాష్ట్రం
3. గ్రామం, జిల్లా, రాష్ట్రం
4. గ్రామం, రాష్ట్రం, కేంద్రం

**635. పంచాయతీ ఏరియా అంటే తెలియజేసేది?**
1. ఆర్టికల్ 243 (ఎ)
2. ఆర్టికల్ 243 (బి)
3. ఆర్టికల్ 24 (ఇ) 4. ఆర్టికల్ (జి)

**636. ఆర్టికల్ 243–జి పంచాయతీలకు కింది దాన్ని కలిగిస్తుంది?**
1. పన్నులు వేయడం
2. అధికార నిర్వహణ
3. ఆర్థిక (ఫైనాన్స్) కమిషన్ ఏర్పాటు చేయడం
4. పంచాయతీలకు ఎలక్షన్లు నిర్వహించడం

**637. రాజ్యాంగ 74వ సవరణ చేసిన సంవత్సరం?**
1. 1991 2. 1992
3. 1990 4. 1994

**638. రాజ్యాంగంలోని 12వ షెడ్యూల్ దీని ద్వారా చేర్చబడింది?**
1. 74వ సవరణ 2. 73వ సవరణ
3. 83వ సవరణ 4. 90వ సవరణ

**639. షెడ్యూల్–XI లో కనబరిచిన అంశాలు?**
1. 19 అంశాలు 2. 18 అంశాలు
3. 29 అంశాలు 4. 28 అంశాలు

**640. స్థానిక స్వపరిపాలన సంస్థల స్థాపన VIIవ షెడ్యూల్‌లోని ఏ జాబితా కింద వస్తుంది?**
1. లిస్ట్–1 2. లిస్ట్–3
3. లిస్ట్–2 4. లిస్ట్–4

**641. మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రథమంగా ఏ స్టేట్‌లో స్థాపించారు?**
1. రాజస్థాన్ 2. ఒడిశా
3. బీహార్ 4. కేరళ

**642. గ్రామ పంచాయతీ ఏర్పాటును తెలియజేసేది?**
1. ఆర్టికల్ 39ఎ 2. ఆర్టికల్ 40
3. ఆర్టికల్ 41 4. ఆర్టికల్ 42

**643. రాజ్యాంగంలో 1992, 73 సవరణ ద్వారా చేర్చిన కొత్త భాగం?**
1. IX 2. X
3. X 4.VII

**సమాధానాలు**

| | | |
|---|---|---|
| 600.3 | 601.4 | 602.1 |
| 603.1 | 604.1 | 605.3 |
| 606.3 | 607.4 | 608.1 |
| 609.1 | 610.3 | 611.2 |
| 612.3 | 613.2 | 614.3 |
| 615.4 | 616.1 | 617.3 |
| 618.4 | 619.3 | 620.3 |
| 621.1 | 622.1 | 623.3 |
| 624.2 | 625.3 | 626.4 |
| 627.3 | 628.4 | 629.4 |
| 630.3 | 631.1 | 632.2 |
| 633.4 | 634.1 | 635.3 |
| 636.2 | 637.2 | 638.1 |
| 639.3 | 640.3 | 641.1 |
| 642.2 | 643.1 | |

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..